Digital, tmedia.net.in

టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

మంగళవారం - 28-జూలై - 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

Digital, tmedia.net.in
టీ-మీడియా
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టేషన్
సామాజికం.. ప్రజల పక్షం...
వార్త విశ్వసనం
మీ సేవలు
ప్రెస్ క్లబ్ బుకింగ్ / ఇతరత్రా ప్రెస్ మీట్ ఏర్పాట్లు సేవలు
ఇంటర్వ్యూల నిర్వహణ
ప్రెస్ నోట్స్ – ఉచితంగా పాయింట్స్ తయారీ
ప్రెస్ నోట్స్ డెలివరీ సేవలు
ప్రింట్ & Print / Online సంచికలు
ఐడి కార్డుల తయారీ
Digital Media Ethics Code–2021 & Online Services
మీ ఫోటోలతో ప్రముఖ డిజిన్ని, ఫ్రీలాన్సర్‌గా తయారీ
ప్రెస్ మీట్ వీడియోలు
ఇంటర్వ్యూలు
ప్రెస్ నోట్స్ / కంటెంట్
ప్రత్యేక సంచికలు
నిజం మా ధర్మం.. ప్రజలు మా శక్తి..
PhonePe ACCEPTED HERE Scan & Pay Using PhonePe App
SHANKARAPATI MURALI KRISHNA
ప్రకటనలకోసం సంప్రదించండి: 8919710365
ఎడిటర్ & మీడియా కన్సల్టెంట్
శనగపాటి మురళీ కృష్ణ
మీ కార్యక్షేత్రం.. మా బాధ్యత. మీ విజయమే మా లక్ష్యం..!
సమస్యలు • సందేహాలు • సలహాలు • సమాచారం • సేవ

దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు

– కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ వార్నింగ్!
–పోలీసుల చర్యలు ఒప్పందానికి విరుద్ధమని ఆరోపణ

టి మీడియా, జూలై 27, ఢిల్లీ బ్యూరో: నీట్ ఆందోళనల సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆరోపిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (ఇఒజ) కేంద్ర ప్రభుత్వానికి మరోసారి వార్నింగ్ ఇచ్చింది. విద్యార్థులపై నమోదైన కేసుల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలకు దిగుతామని హెచ్చరించింది. సోమవారం రోజు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పార్టీ ప్రతినిధి ఆశుతోష్ రాంకా– బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌ను ఉద్దేశించి పోస్ట్ చేశారు. నిరసనకారులపై ఎలాంటి పోలీసు చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని పాటించడం లేదని ఆరోపించారు.బిహార్, బెంగాల్లో వందల మంది విద్యార్థుల్ని అరెస్ట్ చేశారని, ఢిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో ఆందోళనకు మద్దతు ఇచ్చిన వాలంటీర్లను పోలీసులు వేధిస్తున్నారని రాంకా ట్వీట్ చేశారు. నిరసనకారులపై రిజిస్టర్ అయిన అన్ని ఎఫ్ఐఆర్లను వెంటనే రద్దు చేయాలని, ఇప్పటికే అదుపులోకి తీసుకున్న విద్యార్థుల్ని విడుదల చేయాలని అన్నారు. ఇంకా భవిష్యత్తులో కూడా కొత్త కేసులు నమోదు చేయబోమని లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడిన రాంకా– జూలై 25న మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్తో జరిగిన మూడో విడత చర్చల్లో కీలక ఒప్పందం కుదిరిందని వెల్లడించారు. జంతర్ మంతర్ నిరసనలు, జూలై 20న జరిగిన ఆందోళనతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు సంబంధించి నిరసనకారులు, నిర్వాసకులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్లను ఉపసంహరించుకోవాలన్న ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. భవిష్యత్తులో కూడా కొత్త కేసులు నమోదు చేయబోమని హామీ ఇచ్చిందన్నారు.ఈ ఒప్పందానికి సంబంధించిన డ్రాఫ్ట్ పేపర్లను తాము ఇప్పటికే జేపీ నడ్డా, జితేంద్ర సింగ్కు అందజేశామని, మంగళవారం నాటికి ప్రభుత్వం కూడా లిఖితపూర్వక ఒప్పందం ప్రతిని అందిస్తామని చెప్పిందని ఆశుతోష్ రాంకా అన్నారు. ఇరు పక్షాల న్యాయవాదులు పరిశీలించిన తర్వాత తుది ఒప్పందం ఖరారవుతుందని చెప్పారు. మంగళవారం లోపు ప్రభుత్వం లిఖితపూర్వక ఒప్పందాన్ని అందించకపోతే, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, యువతను విడుదల చేయకుంటే కాక్రోచ్ జనతా పార్టీ మళ్లీ దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా పార్లమెంటులో కూడా ఈ అంశం ప్రతిధ్వనించింది. బిహార్లో విద్యార్థులపై పోలీసుల చర్యలు, కాల్పుల ఆరోపణలపై సమాజ్వాదీ పార్టీ, కాంగ్రెస్ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దీనికి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

న్యాయసహాయం కోసం అన్లైన్ ఎయిడ్ ఫండ్!

నీట్ పేపర్ లీక్ అంశంపై ఆందోళన ముగిసిన తర్వాత కూడా విద్యార్థులపై కేసులు నమోదు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన సీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాసకులకు న్యాయ 2లో..

హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్‌ను తొలగించండి

– హైకోర్టు ఆదేశం

టి మీడియా, జూలై 27, హైదరాబాద్ బ్యూరో : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రంగనాథ్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. సెక్రటరీ ర్యాంకు స్థానంలో ఉన్న అధికారి కోర్టు ధిక్కరణ సరికాదన్న హైకోర్టు రంగన్నా 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులను ఓ ఉన్నతాధికారి ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని పేర్కొంది.

ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించిన హైకోర్టు

ఏవీ రంగన్నా ప్రస్తుతం 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నట్లు హైకోర్టు పేర్కొంది. ఒక ఉన్నతాధికారిపై ఇన్ని పిటిషన్లు ఉండటంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎందుకు వచ్చాయని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది.

ఏవీ రంగనాథ్ బేషరతుగా క్షమాపణలు

అంతకుముందు కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణలో భాగంగా ఏవీ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు బేషరతుగా క్షమాపణలు చెబుతూ ఆఫిడవిట్ దాఖలు చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని 40 ఎకరాల భూవివాదంలో కోర్టు స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు జోక్యం చేసుకున్నారంటూ శాంతా శ్రీరామ్ కృష్ణన్ సంస్థ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ఆదేశాల మేరకు ఆయన ఈ ఆఫిడవిట్టు సమర్పించారు.

పిటిషనర్ అవాస్తవాలు చెప్పారు

కోర్టులు, న్యాయవ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. వివాదాస్పద 40 ఎకరాల స్థలంలోకి హైడ్రా వెళ్లలేదని, పిటిషనర్ అవాస్తవాలు చెబుతున్నారని ఆయన కోర్టుకు వివరించారు. పిటిషనర్ అవాస్తవాలు చెప్పారని తెలిపారు. అయినప్పటికీ, కోర్టు ఆదేశాల మేరకు బేషరతుగా క్షమాపణలు తెలుపుతూ లిఖితపూర్వక ఆఫిడవిట్ సమర్పించారు.

హైకోర్టు తాజా సంచలన ఆదేశం

కోర్టు ఉత్తర్వులను పదే పదే ధిక్కరిస్తున్నారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటూ, రంగనాథ్ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి వెంటనే తొలగించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆదేశించింది. గతంలో శ్రీరామ్ కృష్ణన్ సంస్థ దాఖలు విచారణలో కూడా ప్రైవేట్ ఆస్తిలో జోక్యం చేసుకోరాదంటూ న్యాయస్థానం ఉత్తర్వులున్నా, పదే పదే కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్న హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల రక్షణకు చేపడుతున్న చర్యలు అభినందనీయమే కానీ, ఇలా కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల భూములోల్లికి దూసుకువెళ్లడం సరికాదని వ్యాఖ్యానించింది.

చట్ట ప్రకారమే విధులు నిర్వర్తించాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్ను తొలగించాలన్న హైకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేత ప్రవీణ్కుమార్ స్వాగతించారు. పేదల ఇళ్లపై ప్రతాపం చూపేందుకే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ఏర్పాటు చేశారని, 63 కోర్టు ధిక్కరణ కేసులు హైడ్రా కమిషనర్ వైఖరికి అద్దం పడుతోందని పేర్కొన్నారు. లోతుకుంట, బహదూర్పుర, అమీన్పూర్లో హైడ్రా అరాచకాలు చిట్టా పెద్దదని తెలిపారు. పేదలకో న్యాయం, రేవంత్ రెడ్డి సోదరుడికి ఇంకో న్యాయమా? అని ప్రశ్నించారు. అధికారులు ఎవరైనా చట్ట ప్రకారమే విధులు నిర్వర్తించాలని, తప్పు చేసిన అధికారులపై బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక చర్యలుంటాయని వెల్లడించారు.

పీహెచ్డీ పట్టాల కొనుగోలు

–అధ్యాపక పోస్టుకు దరఖాస్తు

టి మీడియా, జూలై 27, అదిలాబాద్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అతిథి అధ్యాపకుల నియామకాల ప్రక్రియలో నకిలీ పీహెచ్డీ పట్టాల వ్యవహారం కలకలం రేపుతోంది. ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 64 అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ పూర్తికాగా, కొంతమంది అనర్హులు అక్రమ మార్గంలో పొందిన పీహెచ్డీ సర్టిఫికెట్లతో పోటీలో నిలవడం తీవ్ర చర్చకు దారితీసింది. దీంతో నిజాయతీగా నెట్, సెట్, పీహెచ్డీ పూర్తి చేసిన అభ్యర్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.64 పోస్టులకు భారీ పోటీ : ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మొత్తం 64 అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ నెల 24 వరకు దరఖాస్తులు స్వీకరించగా, ఈరోజు, రేపు తేదీల్లో ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన, డెమో, ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు. నెట్, సెట్, పీహెచ్డీ అర్హతలకు ప్రాధాన్యం ఉండటంతో అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.రూ.4.5 లక్షలకు పీహెచ్డీ పట్టాలా? : కొంతమంది అభ్యర్థులు ఉత్తర్ప్రదేశ్, సిక్కిం, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని కొన్ని ప్రైవేట్ యూనివర్సిటీలకు డబ్బులు చెల్లించి పీహెచ్డీ పట్టాలు పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

GLOCAL UNIVERSITY
(A University Established by UP Act 2 of 2012)
PROVISIONAL CERTIFICATE
This is to certify that
S/D/D GANGANNA SHAMI G
Registration No. GU21X2118
has successfully completed Doctor of Philosophy in Political Science
from Glocal University during the session 2021-2025 He/She has secured overall
Awarded
CGPA/Percentage on 10/100 point scale.
Date of Issue: 16-07-2025
Controller of Examinations

ముఖ్యంగా ఉత్తర్ప్రదేశ్కు చెందిన ఓ ప్రైవేట్ యూనివర్సిటీ నుంచి రూ.4.5 లక్షలు చెల్లించి పీహెచ్డీ పట్టాలు కొనుగోలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ యూనివర్సిటీ యాజమాన్యంపై ఈడీ కేసులు నమోదై ఆస్తులు కూడా అటాచ్ చేసినట్లు ఆన్లైన్లో సమాచారం ఉండటంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి.నెలరోజుల్లోనే డాక్టరేట్! : సాధారణంగా ఎదేళ్లపాటు పరిశోధన చేసి పొందాల్సిన డాక్టరేట్ను ఓ యువకుడు కేవలం నెలరోజుల్లోనే పొందినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాక, అదే వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ మరికొందరి నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి సీక్రిలోని యూనివర్సిటీల నుంచి పీహెచ్డీ పట్టాలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిజమైన అభ్యర్థుల్లో ఆందోళన : అక్రమంగా పొందిన పీహెచ్డీ పట్టాలతో అనర్హులు నియామకాల పోటీలో నిలవడం వల్ల నిజంగా పరిశోధనలు పూర్తి చేసి అర్హతలు సాధించిన అభ్యర్థులు నష్టపోతున్నామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు సర్టిఫికెట్ల ప్రామాణికతను క్షుణ్ణంగా పరిశీలించి, నకిలీ లేదా అక్రమంగా పొందిన అర్హతలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు...

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
మధిర లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం

2 లో

శాంతియుత నిరసన రాజ్యాంగ హక్కు

– ఆందోళన పేరుతో పోలీసుల బలప్రయోగం సరికాదు: సుప్రీంకోర్టు

టి మీడియా, జూలై 27, ఢిల్లీ బ్యూరో : శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దాన్ని ఎవరికీ నిరాకరించే అవకాశం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు జరుగుతున్నాయనే కారణంతో పోలీసులు అతిగా బలప్రయోగం చేయడాన్ని సమర్థించలేమని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనల నిర్వహణకు సంబంధించి ఏకరూప మార్గదర్శకాలు రూపొందించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కూడా వెల్లడించింది. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల 2లో..

మోదీ సర్కార్ అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తోంది'

– ఏఐసిసి నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

టి మీడియా, జూలై 27, ఢిల్లీ బ్యూరో: విద్యార్థి లోకం పట్ల మోదీ సర్కార్ అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వివిధ రాష్ట్రాల్లో విద్యార్థుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం ఏకే-47, పెట్రోల్ గన్స్లతో సహా పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను ఉపయోగిస్తోందని ఎక్స్ వేదికగా ఆరోపించారు.

అమిత్ షానే కారణం!

జూలై 20న జరిగిన 'సంసద్ ఘేరో' నిరసన సందర్భంగా విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీకి అమిత్ షానే కారణమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. రాజ్యసభలో 'విద్యార్థులపై పోలీసు చర్యలు' అంశంపై జరిగిన చర్చల సందర్భంగా ఆయన ఈ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై తక్షణమే చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద నోటీసు ఇచ్చానని చెప్పారు. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం ఈ అంశాన్ని చేపట్టడం సాధ్యం కాదని రాజ్యసభ వైస్ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేస్తూ, గతంలో ఇచ్చిన రూలింగ్స్ను ప్రస్తావించారు. అయినా సరే దీనిపై చర్చ జరపాలని ఖర్గే పట్టుబడ్డారు. 'భారతదేశ చరిత్రలో విద్యార్థులను కొట్టడం, తడ్చుకెళ్లడం ఎప్పుడూ జరగలేదు. దీనికి అమిత్ షాయే బాధ్యుడు' అని అన్నారు. దీనిపై గందరగోళం ఏర్పడడంతో వైస్ఛైర్మన్ సభను వాయిదా వేశారు.

కొత్త బిల్లు వల్ల ఉపయోగమేంటి?

మరోవైపు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'న్యూ ఎగ్జామ్ బిల్లు' వల్ల ఎలాంటి ఉపయోగం లేదని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ అభిప్రాయపడ్డారు. విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని ఇంకా ఎఫ్ఐఆర్లను నమోదు చేస్తూనే ఉన్నారు. మరి ఈ 'పబ్లిక్ ఎగ్జామినేషన్(ప్రివెన్షన్ ఆఫ్ అన్ఫెయిర్ మీన్స్) అమెండ్మెంట్ బిల్లు, 2026' ఉద్దేశం ఏమిటని ఆమె ప్రశ్నించారు. 'లిహార్, బెంగాల్ రాష్ట్రాల్లో విద్యార్థులపై ఇంకా ఎఫ్ఐఆర్లు నమోదు అవుతున్నాయని నేను విన్నాను. అయితే అవి నిజమా, కాదో నాకు ఇంకా తెలియదు. నా ఉద్దేశం ఏమిటంటే, విద్యార్థులపై ఇంకా కేసులు నమోదు అవుతుంటే, అరాంటపుడు కొత్తగా తెస్తున్న పేపర్ లీక్ నిరోధక బిల్లు వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి?' అని ప్రియాంక్ గాంధీ ప్రశ్నించారు.

పార్లమెంట్ మకర ద్వారం వద్ద నిరసనలు

మరోవైపు విద్యార్థులపై పోలీసుల చర్యను తప్పుబడుతూ, పార్లమెంట్ మకర ద్వారం వద్ద ప్రతిపక్ష నేతలు సోమవారం నిరసనలు చేపట్టారు. ఈ అంశంపై తక్షణమే పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనిపై లోక్సభలో వాయిదా తీర్మానం , రాజ్యసభలో బిజినెస్ సస్పెన్షన్ నోటీసులు ఇచ్చాయి.

టాస్క్ఫోర్స్

నీట్ పరీక్ష అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు నిరసనలు చేపట్టడంతో ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ప్రధాని మోదీ నందన్ నిలేకని నేతృత్వంలో పరీక్షల సంస్కరణల కోసం ఉన్నత స్థాయి టాస్క్ఫోర్స్ను ఏర్పాటు చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించే పరీక్షల్లో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడానికి సాంకేతిక, నిర్మాణాత్మక సంస్కరణలు సిఫార్సు చేసే బాధ్యతను ఈ టాస్క్ఫోర్స్కు అప్పగించారు.

T MEDIA
బ్రేకింగ్
T MEDIA
(తెలుగు డిజిటల్)
క్లాసిఫైడ్స్ (ప్రకటనలు)
20 పదాలు, 4లైన్లు తో
కేవలం రూ 119/- లు మాత్రమే
అద్దెకు
అమ్మకం
SALE
ఉద్యోగ
ఉపాధి అవకాశాలు
తదితర ప్రకటనలు
GST BILL
నోట్: అన్ని రకాల ప్రకటనలకు జీ ఎస్ టీ బిల్లు ఇవ్వబడును.
సంప్రదించండి:
8919710365
7382990365
8500459365
ప్రకటన ఇవ్వండి విజయవంతం చేయండి
త్వరగా • సులభంగా • నమ్మకంగా

అర్చక కుటుంబానికి ఆర్థిక చేయూత

టీ మీడియా, జూలై 27, ఖమ్మం : ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామం లోని ఎస్ టి కె వెంకటేశ్వర్లు భార్య ఐదు రోజుల క్రితం ఆడ శిశువుకు జన్మనిచ్చిది అట్టి నవ జాత శిశువును అత్యవసర చికిత్స నిమిత్త మై విజయవాడ లోని అనువై బేబీ కేర్ సెంటర్ నందు చేర్పించడం జరిగినది వైద్యానికి అవసరం అయ్యో ధన సహాయం కొరకు మండల డి డి యన్ అధ్యక్షుడు ఆయన కొత్తూరు రాజేష్ శర్మ ను అలాగే అర్చకులు కాశవజ్జల నరసింహమూర్తి ని అభ్యర్థించగా వారు జిల్లా సంఘానికి సమాచారం చేరావేశారు జిల్లా సంఘం అభ్యర్ధనను మన్నించి జిల్లాలోని అర్చకులు అందరి ద్వారా 81వేల రూపాయలు సేకరించి అర్చకునికి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డి డి యన్ అర్చక సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ కార్యదర్శి మరింగంటి భార్గవా చార్యులు రాష్ట డి డి యన్ అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు అన్నావజ్జల ప్రసాద్ శర్మ నేలకొండపల్లి మండల అధ్యక్షులు చిలుకూరు నాగమూర్తి అర్చకులు కె.చంద్రశేఖర శర్మ పాల్గొన్నారు ఈ సందర్బంలో ఎస్ టి కె వెంకటేశ్వర్లు అత్యవసర సమయంలో నా కుటుంబానికి అండగా నిలబడి ఆర్థిక సహాయం అందించిన జిల్లా దూప దీప నైవేద్య అర్చక సంఘానికి జిల్లాలోని డిడియన్ అర్చకులకు ఋణపడి ఉంటానని ప్రకటిస్తూ అందరికి ధన్యవాదములు తెలియజేశారు

బ్రిడ్జిని సందర్శించిన బాజపా శ్రేణులు

టీ మీడియా, జులై 27 పెబ్బేరు: వనపర్తి జిల్లా పెబ్బేరు పెబ్బేరు నుండి కొల్లాపూర్ వెళ్లే ప్రధాన రహదారిలో షేరు పల్లి దగ్గర నిర్మాణంలో వుండి అసంపూర్తిగా వున్న బ్రిడ్జిని సందర్శించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లించనీ కారణంగా నాలుగు సంవత్సరాలు నుంచి బ్రిడ్జిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు వనపర్తి శాసనసభ్యులు మేగారెడ్డి ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేస్తే గెలిచారు కావున కొల్లాపూర్ పెబ్బేరు ఉమ్మడి మండల ప్రజలకు అధిక వర్షం వస్తే తాత్కాలిక రోడ్డు వెంట వెళ్లే పరిస్థితి లేదు కావున ఎమ్మెల్యే స్పందించి వెంటనే నిధులు విడుదల చేయించి బ్రిడ్జిని పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ని బీ జె పీ డిమాండ్ చేశారు త్వరలో ఈ బ్రిడ్జిని నిర్మించకపోతే ఇదే బ్రిడ్జిపై బీజేపీ తీవ్ర ఆందోళన చేస్తుందని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాఘవేందర్ గౌడ్ బిజెపి పెబ్బేరు రూరల్ మండల అధ్యక్షుడు నాగరాజ్ యాదవ్ పెబ్బేరు బిజెపి పట్టణ అధ్యక్షులు క్రాంతి నాయుడు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్ బిజెపి జిల్లా నాయకులు వెంకటరామిరెడ్డి బిజెపి మండల నాయకులు దేవేందర్ నాయుడు అరవింద్ బీజేవైఎం జిల్లా నాయకులు చింతకాయల శివ సుధీర్ రెడ్డి ఐటీ సెల్ కన్వీనర్ గంధం శివ భూత్ అధ్యక్షుడు ఆంజనేయులు పాల్గొన్నారు

పోచమ్మ తల్లి బోనాల పాట విడుదల

టీ మీడియా ,జులై 27 ,ఆత్మకూరు: వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నల్ల పోచమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో రూపొందించిన ఆత్మకూర్ నల్ల పోచమ్మ తల్లి బోనాల పాట – 2026 విడుదల కార్యక్రమానికి పట్టణానికి చెందిన భక్తులు, గ్రామ ప్రజలకు, యువతకు, సాంస్కృతిక ప్రేమికులు వచ్చ ఎంవీ రామన్ హై స్కూల్ (సి బి ఎస్ సి), ఆత్మకూర్ ఆడిటోరియం ఉదయం అమ్మవారి మహిమను, ఆత్మకూర్ బోనాల వైభవాన్ని ప్రతిబింబించే ఈ ప్రత్యేక పాట విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీధర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్లు, అన్ని రాజకీయ పార్టీల మండల నాయకులు, పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

టీ మీడియా, జులై 27 ,చిన్నచింతకుంట: మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింత మండల కేంద్రంలో హలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఎన్నో పథకాలు అమలు చేసిన కూడా ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులకు సహకరించడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులు వర్షాభావ పరిస్థితుల్లో తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. మోడీ సర్కారు రైతులకు ఇటువంటి సంక్షోభ సమయాల్లో ఆదుకోవడానికి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం అమలు చేశారు. అతితక్కువ ప్రీమియం 2% కడితే మిగతా ఎక్కువ మొత్తం ప్రీమియం కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సి ఉన్న ది. ఎకరాకు 30 వేలనుంచి 40 వేల వరకు పంట బీమా వచ్చే పథకాన్ని కేంద్రం ఏర్పాటు చేస్తే ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం సహకరించకుండా రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నది.మన పక్కన ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకుంటున్నది. ఇక్కడి ప్రభుత్వం మాత్రం మోడీ సర్కారు కు క్రెడిట్ దక్కుతుందని మూర్ఖంగా ప్రవర్తిస్తున్నది.ఈ మధ్యనే మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ 250 కోట్లు బీమా కు ప్రీమియం చెల్లించి రైతు కు అండగా నిలిచింది. మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నది. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ లో వేసిన వరి,పత్తి, మక్క జొన్న ,పల్లి,పంటలకు,ఫసల్ భీమా యోజనలో తన వంతు భీమా ప్రీమియం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నది. అసెంబ్లీ లోని అన్ని మండల కేంద్రాల్లో బీజేపీ మండల జిల్లా నాయకులుతహశీల్దార్ కార్యాలయంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలని వినతి పత్రాలు ఇస్తామని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నంబి రాజు తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, మండల అధ్యక్షుడు దశరథ్, ఆకుల అంజన్న, భువనేశ్వర్, లంకల రవి, బాలచంద్రుడు, సూరి, దేవ, లక్ష్మణ్, గంజి వెంకటేష్, కుక్కల శేఖర్, రాజమూరు శ్రీను, లక్ష్మణ్,శంకర్, చందర్, గోవింద్ రాజు తదితరులు పాల్గొన్నారు

లీకేజీ లేకుండా నీటి సరఫరా జరగాలి

–జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

టీ మీడియా జులై, 27 ,టేక్మాల్ : మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి లీకేజీ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం టేక్మాల్ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా పంపింగ్ కేంద్రాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంపింగ్ విధానం, నీటి నిల్వలు మరియు సరఫరా ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఎక్కడా లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, ప్రజలకు రక్షిత మంచినీరు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరా విభాగ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

టీ మీడియా, జులై 27 పెబ్బేరు: వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని మోడల్ స్కూల్లో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ ఫలితాల్లో హాకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ కు పెబ్బేరు మోడల్ స్కూల్ విద్యార్థి అయానుద్దీన్ ఎంపికయ్యాడు.అయానుద్దీన్ పెబ్బేరు మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్నాడు ఆయాన్ స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపికైనందున ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ ఉపాధ్యాయ బృందం పిడి కమలాకర్ లు అభినందించి సన్మానించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయాన్ ను ఆదర్శంగా తీసుకుని మిగతా విద్యార్థులు కూడా క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

టీ మీడియా, జూలై 27, పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి: బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సాగునీరు, 24 గంటల విద్యుత్తు, ఇబ్బందులు లేకుండా యూరియా మరియు ఇతర ఎరువుల సరఫరా, ఎక్కువ రేట్లకు ఎరువులు అమ్మకుండా ఉండుట, మొక్కజొన్న అమ్మిన రైతులు కొనుగోలు చేసిన వర్ధన్ డబ్బులు రాని వారికి వెంటనే డబ్బులు ఇప్పించుట ఇలా రైతాంగ సమస్యల కోసం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు రైతు సోదరులు.పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు...

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
ఉచితాలు కావు... ప్రజా పెట్టుబడులు
అర్ధాకలితో ఏ బిడ్డ బడికి వెళ్లొద్దు
సానబెట్టిన వజ్రాల్లా మానవ వనరులు
పాలన అంటే పెత్తనం కాదు... సమాజ హితం
'పీపుల్స్ మార్చ్' నుంచే ప్రజాహిత ఇందిరమ్మ పథకాలు
మధిర లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

టీమీడియా, జూలై 27 మధిర : ఉచిత పథకాలు అనేవి ఈ రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి అని, విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. మిడిమిడి జ్ఞానంతో తెలిసి తెలియక చాలామంది ఉచిత పథకాల పైన విమర్శ చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పరిశ్రమలు ప్రాజెక్టులు ఇతర అనేక అంశాలపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టినట్లుగానే పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరి పైన ప్రభుత్వం పెట్టుబడి పెడుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడి ఫలితాలు ప్రజలు అభివృద్ధి చెంది ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వెళ్లేందుకు దోహదం చేసేవిగా ఉంటాయని ఆయన అన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారాన్ని అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్‌ను డిప్యూటీ సీఎం సోమవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఆశయమని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం ఉదయమే రుచికరమైన, శుచి-శుభ్రతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అర్ధాకలితో పాఠశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పే పాఠాలను సరిగ్గా వినలేక, ఆకలితో సతమతమవుతూ చదువు మీద దృష్టి పెట్టలేని పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదనే ఆలోచనతో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. మానవ వనరులు మన రాష్ట్ర సంపదని, ఏ రాష్ట్ర అభివృద్ధికైనా సహజ వనరులు ఎంత అవసరమో.. సమర్థవంతమైన మానవ వనరులు కూడా అంతే అవసరమని భట్టి విక్రమార్క నొక్కి వక్కాణించారు. అత్యంత ప్రతిభావంతులుగా తయారైనటువంటి మానవ వనరులు ఉన్నటువంటి రాష్ట్రం గాని, దేశం గాని ప్రపంచంలో అత్యంత శక్తివంతంగా మారుతుందని ఆయన అన్నారు. రాష్ట్రానికే కాదు దేశానికి, ప్రపంచానికి కూడా దశా దిశా నిర్దేశం చేయగలిగినటువంటి మానవ వనరుల్ని సానబెట్టిన వజ్రాల్లాగా ప్రపంచం మీదికి మనం వదిలిపెట్టగలగాలని, అటువంటి వజ్రాల్ని తయారు చేసుకోవాల్సిన తరుణంలో మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టే కార్యక్రమానికి నాంది పలికామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 లక్షల మంది విద్యార్థులకి ఒకటే సమయానికి వేడిగా అల్పాహారం అందించడం అంటే ఇది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని, ఈ దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లెక్కించాల్సిన అంశమని అన్నారు. సాధారణంగా ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలకు సమయానికి టిఫిన్ కట్టడమే తల్లిదండ్రులకు కష్టంగా మారిన రోజులివి. అలాంటిది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షల మంది, రెసిడెన్షియల్ స్కూళ్లలోని 7 లక్షల మంది పిల్లలతో కలిపి మొత్తం 27 లక్షల మందికి ఒకే సమయానికి వేడివేడిగా అల్పాహారం అందించడం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశమని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ, ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున అల్పాహారం అందించే వ్యవస్థ లేదని ఆయన పేర్కొన్నారు. హరే కృష్ణ మిషన్ భాగస్వామ్యంతో పకడ్బందీగా, అత్యంత శుభ్రమైన వాతావరణంలో

మెకనైజ్డ్ కిచెన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రస్తుతం మధిరలోని తాత్కాలిక సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా 16 మండలాల స్కూళ్లకు వాహనాల్లో అల్పాహారం అందిస్తున్నామని అన్నారు. రాబోయే 3 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా శాశ్వత కిచెన్ నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారాన్ని అందించనున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. పిల్లలకు అందించే అల్పాహారంతో పాటు పౌష్టికాహారం కోసం వారానికి 3 రోజులు పాలు, మరో 3 రోజులు రాగి జావను ప్రత్యేకంగా అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బడి పిల్లలతో కలిసి భోజనం చేయడం తన రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత తృప్తిని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూశానని భట్టి విక్రమార్క చెప్పారు. ఈ సమయంలో బడుల దుస్థితి, నిరుద్యోగుల ఆవేదన, ఇల్లు లేని పేదల బాధలను విన్నానని చెప్పారు. ఆనాడే నా మనసులో రూపుదిద్దుకున్న ఆలోచనలే నేడు ఒక్కొక్కటిగా పథకాలుగా మారుతున్నాయని భావోద్వేగానికి లోనవుతూ డిప్యూటీ సీఎం తెలిపారు.

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇది మంచి కార్యక్రమమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ఆకలితో వస్తే ఏం వింటారనే మధ్యాహ్న భోజనం పథకం వచ్చిందని, దానికి కొనసాగింపుగా అల్పాహార పథకం వచ్చిందన్నారు. ప్రభుత్వ సౌకర్యాలు అందిపుచ్చుకుని పిల్లలు ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలకు శారీరక దృఢత్వం వున్నప్పుడు చదువు అబ్బుతుందని అన్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అల్పాహార పథకం దోహదపడుతుందని తెలిపారు. ఇది మంచి కార్యక్రమమని, ఎల్లకాలం కొనసాగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్సీఅన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యాంగా ఉండాలని ప్రభుత్వం అల్పాహార పథకం అమలు చేస్తుందని అన్నారు. హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, ది అక్షయ పాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు సత్య గౌర చంద్ర దాస స్వామిజీ మాట్లాడుతూ, ఇది అద్భుత పథకమని అన్నారు. ప్రతిరోజు విద్యార్థిని పాఠశాలకు రప్పించేలా అల్పాహారం ఉంటుందన్నారు. అల్పాహారం తో పాటు పాలు అందిస్తామని తెలిపారు. అల్పాహారం అందజేసే ప్రక్రియను, సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ పనితీరును ఈ సందర్భంగా స్వామీజీ వివరించారు. ఈ కార్యక్రమంలో సింరేణి సిఎండి బుద్ధప్రకాశ్ జ్యోతి, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సీఈఓ కౌంతేయ స్వామీజీ, కార్పొరేషన్ చైర్మన్లు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వర రావు, డిఇఓ సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మధిర లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్పాహార కార్యక్రమం భవిష్యత్ లో దిగ్విజయంగా ముందుకు సాగాలని జరిపించిన నృసింహ మహా యాగంలో పాల్గొన్న అనంతరం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటుగా అందించే మిల్క్ యూనిట్ ను ప్రారంభించారు. అల్పాహారం తయారు చేసే యంత్రాలను, కూరగాయలాంజ్ శుద్దిచేసే మెషీనరీని, ఇతర అన్ని రకాల ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అల్పాహారం చేశారు. ఇడ్లి, పొంగల్, ఉప్మా, పూరీ, రాగి ఇడ్లి, ఇతర వంటకాలను ఆయన రుచి చూసారు. అల్పాహారం సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థులకు ఇడ్లీలు, ఇతర వంటకాలను వడ్డించారు. భట్టి విక్రమార్క వడ్డించే సమయంలో ఆయనతో మాట్లాడేందుకు, చేయిని కలిపేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని చూపారు. అనంతరం వివిధ పాఠశాలలకు అల్పాహారాన్ని అందించే వాహనాలను ఉప ముఖ్యమంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సభ ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విద్యార్థులంతా ముక్తకంఠంతో పాడడంతో సభ వాతావరణం ఉద్వేగంగా.. ఉత్సాహంగా మారింది. వేదిక మీదున్న ఉప ముఖ్యమంత్రి చిన్నారుల ఉత్సాహాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు...

(మొదటి పేజీ తరువాయి)

సహాయం అందించేందుకు ప్రజల విరాళాలతో ఆన్లైన్ లీగల్ ఎయిడ్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో జరిగిన పలు ఉద్యమాల్లో నిరసనలు ముగిసిన తర్వాత పలువురిని లక్ష్యంగా చేసుకొని, తప్పుడు కేసులు పెట్టిన ఘటనలు జరిగాయని సీజేపీ ప్రధాన ప్రతినిధి సౌరవ్ దాస్ అన్నారు. అదే పరిస్థితి మళ్లీ తలెత్తే అవకాశం ఉందనే అనుమానంతో ఉద్యమాన్ని విరమించే ముందు, తర్వాత కూడా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సలహాలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారికి న్యాయ సహాయం అందించేందుకు తాను రూ. 1 కోటి విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు కపిల్ సిబల్. దేశవ్యాప్తంగా న్యాయవాదులు కూడా ముందుకొచ్చి విద్యార్థులకు న్యాయ సహాయం అందించాలని పిలుపునిచ్చారు.

ఫాస్టాక్ కోర్టులో తొలి విచారణ వాయిదా

నీట్- యూజీ 2026 పేపర్ లీక్ కేసు విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫాస్టాక్ కోర్టులో తొలి విచారణ సోమవారం వాయిదా పడింది. ఈ కేసులో సీబీఐ తరఫున న్యాయవాది ఎవరూ హాజరుకాకపోవడంతో న్యాయస్థానం విచారణను ఆగస్ట్ 3 కు వాయిదా వేస్తూ, తదుపరి విచారణకు తప్పనిసరిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ను నియమించాలని ఆదేశించింది. ఈ పరిణామంపై కాంగ్రెస్, కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ– 'పేపర్ లీక్ కేసుల్ని వేగంగా విచారించేందుకు ఫాస్టాక్ కోర్టులు ఏర్పాటు చేశామని కేంద్రం చెబుతుంటే, తొలి విచారణకే సీబీఐ న్యాయవాది హాజరుకాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.' అని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం పేపర్ లీక్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎలా చెప్పగలదని ప్రశ్నించారు.

జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల సందడి!

మరోవైపు జంతర్ మంతర్ దగ్గర 36 రోజుల పాటు సాగిన సీజేపీ విద్యార్థుల నిరసనల తర్వాత అక్కడ పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. నిరసన శిబిరాలు తొలగించినప్పటికీ, ఆందోళనలు జరిగిన ప్రదేశాన్ని చూసేందుకు ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు, యువత అక్కడికి వస్తున్నారు. కొందరు సెల్ఫీలు తీసుకుంటుండగా, మరికొందరు సోషల్ మీడియాలో చూసిన ప్రదేశాన్ని ప్రత్యక్షంగా చూడాలని వచ్చినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో జంతర్ మంతర్ వద్ద కొత్త నిరసనలు కూడా ప్రారంభమయ్యాయి. గోర్ఖాలాండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం గోర్ఖాలాండ్ రాష్ట్రీయ మంచ్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మరోవైపు మహిళలకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మరో మహిళా సంఘం కూడా నిరసనలు కొనసాగిస్తోంది.

శాంతియుత నిరసన రాజ్యాంగ హక్కు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థలో అక్రమాలపై విద్యార్థులు చేపట్టిన నిరసనల సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్, టియర్గ్యాస్ ప్రయోగించారంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

పోలీసుల భద్రత కూడా ముఖ్యమే

విచారణ సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణన్, కాలిన్ గోన్సాల్వేస్, వికాస్ సింగ్ వాదనలు వినిపించారు. మరోవైపు విచారణ సందర్భంగా నిరసనల్లో కొందరు పోలీసు సిబ్బందిపై కూడా దాడులు జరిగాయని ఒక న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి జోయ్మాల్య బాగ్చి, 'వారు ఎవరైనా సరే, ప్రతి ఒక్కరి ప్రాణం విలువైనదే. పోలీసు సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమైనది. వారికి తగిన భద్రత ఎందుకు కల్పించలేదో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరే అంశాన్ని కూడా పరిశీలిస్తాం' అని అన్నారు. పోలీసుల కుటుంబ సభ్యులు దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్ను కూడా ఇతర పిటిషన్లతో కలిసి విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.

మంగళవారం తదుపరి విచారణ

విద్యార్థులపై పోలీసుల బలప్రయోగానికి సంబంధించిన పిటిషన్లతో పాటు, పోలీసు సిబ్బందిపై జరిగిన దాడుల అంశానికి సంబంధించిన పిటిషన్ను కూడా కలిపి మంగళవారం విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనల నిర్వహణకు సంబంధించిన ఏకరూప మార్గదర్శకాల అంశంపైనా కోర్టు పరిశీలన జరిపే అవకాశం ఉంది.

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో సంస్కరణలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి డిమాండ్లతో సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిరసనలు చేపట్టారు. జులై 20న చలో పార్లమెంట్‌కు పిలుపునివ్వగా, అది ఉద్రిక్తంగా మారింది. దీనిపై అత్యవసరంగా విచారణ చేపట్టాలని న్యాయవాది నరేంద్ర మిశ్రా సుప్రీం కోర్టును అభ్యర్థించారు. పోలీసు దాడులకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని, వారి కోసమైనా అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అయితే దీనిని తిరస్కరించింది. విద్యార్థులపై పోలీసులు అతిగా ప్రవర్తించారని విపక్షం మండిపడుతోంది. శాంతియుతంగా ఉద్యమిస్తున్న వారిపై అనాగరిక దాడికి బాధ్యులెవరో తేల్చాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. దీనికి హోంమంత్రి అనుమతించారా అని ప్రశ్నించారు.